**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/**18/2021**. **తేది: 26** -5-2021

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తోన్న వ్యవసాయ, అగ్రిఇంజనీరింగ్, ఆర్గానిక్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు అర్హతలలో సడలింపులు చేస్తూ, ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయం అకాడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్‌కుమార్ తెలిపారు. గతంలో కేవలం గ్రామీణ ప్రాంతాలలో చదివిన విద్యార్థులకు (నాలుగేళ్లపాటు తప్పక గ్రామీణ ప్రాంతాలలో చదివి ఉండాలి) మాత్రమే ప్రవేశాలు కల్పిస్తుండగా ఇకమీదట 60 శాతం సీట్లు గ్రామీణ విద్యార్థులు, 40 శాతం గ్రామీణ, అర్బన్ విద్యార్థులతో భర్తీ చేయాలని నిర్ణయించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. పాలిసెట్‌లో పొందిన ర్యాంకుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు జరుపనున్నారు. నాలుగేళ్ళపాటు గ్రామీణ ప్రాంతాలలో చదివిన విద్యార్థులు మాత్రమే గ్రామీణ కోటాకు అర్హులు. అలాగే గతంలో 10వ తరగతి పాస్ అయినవారు మాత్రమే ఈ కోర్సులలో చేరేందుకు అర్హులు కాగా, ఇకమీదట ఇంటర్, చదివిన విద్యార్థులు, పాలిసెట్‌లో ర్యాంకుపొంది, మెరిట్ సాధిస్తే డిప్లొమాలో ప్రవేశాలకు అర్హులుగా నిర్ణయించారు. అయితే వయో నిబంధనలో మాత్రం మార్పులు చేయలేదు. 15 సంవత్సరాలు పూర్తిఅయి 22 ఏళ్ళలోపు వయస్సు ఉన్న వారు మాత్రమే అర్హులని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. పాలిసెట్-2021 ర్యాంకుల ఆధారంగా విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలోని అగ్రికల్చర్, అగ్రిఇంజనీరింగ్, ఆర్గానిక్ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తామని అన్నారు.